News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :168 | ఖమ్మం | ఆదివారం, ఆగస్టు 3, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు

### కేటీఆర్ పరువు నష్టం కేసులో.. ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశం



రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశించింది. తనపై మంత్రి సురేఖ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువునష్టం కేసు

వివరాలు 2లో..

## మతపరమైన లబ్ధికే కాంగ్రెస్ నాటకం

- రాష్ట్రంలో భాజపా అధికారం చేపట్టాక 42% రిజర్వేషన్లు బీసీలకే కేటాయిస్తాం
- మహాధర్నాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



బీసీలకు 42% రిజర్వేషన్లపై ఇచ్చిన హామీ అమలు చేయడం చేతకాని కాంగ్రెస్ పార్టీ, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయడం సిగ్గుచేటని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆ రిజర్వేషన్లు బీసీలకు మేలు చేసేవి కావని, మతపరంగా

వివరాలు 2లో..



## మోదీని గద్దె దించేది కాంగ్రెస్సే

- వచ్చే ఎన్నికల్లో రాహుల్ ఆ పని చేసి చూపిస్తారు
- వయసు సాకుతో అడ్వాణీ, జోషీలను మోదీ తప్పించారు..
- ఆయన్ను దించడం ఆరెస్సెస్‌కు చేతకాలేదు
- కాంగ్రెస్ న్యాయవిభాగం సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

ప్రధాని నరేంద్రమోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ.. ఇద్దరూ పూర్తి భిన్న ధ్రువాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. మోదీ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి.. గత 25 ఏళ్లుగా కుర్చీని వదిలిపెట్టకుండా అధికారం చెలాయిస్తుంటే, అదే సమయంలో రాహుల్‌గాంధీ మాత్రం పేదలు, దళితులు, ఆదివాసీలు, ఓబీసీలకు సామాజిక న్యాయం చేయడానికి నిరంతర పోరాటం చేస్తున్నారన్నారు. 75 ఏళ్ల వయసు నిండిన వారంతా గద్దె దిగాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ ప్రకటిస్తే.. మోదీ అది తనకు వర్తించదన్నట్లుగా పదవిని వదలడం లేదని ఎద్దేవా చేశారు. ఆరెస్సెస్‌కు చేతకాని ఆ పనిని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ చేసి చూపుతారని ప్రకటించారు. మోదీని గద్దె దింపి బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పన ద్వారా కొత్తశకాన్ని సృష్టించే శక్తి రాహుల్‌గాంధీకి ఉందని వెల్లడించారు. కాంగ్రెస్ న్యాయవిభాగం శనివారం దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో ఏర్పాటు చేసిన 'కాన్‌స్టిట్యూషనల్ ఛాలెంజెస్... పర్‌స్పెక్టివ్ అండ్ పాత్‌వేస్' సదస్సులో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

**దారి తప్పిన వారిని గాడిలో పెట్టే సత్తా కాంగ్రెస్‌కు ఉంది**

"బ్రిటిషర్లను ఓడించి

వివరాలు 2లో..

# తెలంగాణ పోరాట స్ఫూర్తి ఆటల్లో చూపిద్దాం

- ప్రపంచంతో పోటీ పడేందుకే నూతన క్రీడా విధానం రూపొందించాం
- ఒలింపిక్స్‌లో పతకాలే మన లక్ష్యం
- రెండు ఆటల ఆతిథ్యానికి సిద్ధం
- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- కాంక్లేవ్ సందర్భంగా స్పోర్ట్స్ పాలసీ ఆవిష్కరణ
- హాజరైన ప్రముఖ క్రీడాకారులు



క్రీడల్లో ప్రపంచంతో తెలంగాణ పోటీపడేలా స్పోర్ట్స్ పాలసీని రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీలతో రాష్ట్ర క్రీడా రంగాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌లో స్పోర్ట్స్ పాలసీకి ఒక ఛాప్టర్ కేటాయించామని చెప్పారు. నూతన క్రీడా విధానంతో రాష్ట్రంలో కొత్త అధ్యాయం మొదలు కానుందని సీఎం వివరించారు. శనివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో రాష్ట్ర నూతన క్రీడా విధానాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. "తెలంగాణ క్రీడా విధానం ఒక కాగితం కాదు.. బంగారు అక్షరాలతో రాసిన పత్రం. ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడమే మా లక్ష్యం. స్పోర్ట్స్ పాలసీతో రాష్ట్రంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది" అని సీఎం ఈ సందర్భంగా అన్నారు. క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్‌రెడ్డి, శాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి, ఒలింపియన్లు అభినవ్ బింద్రా, గగన్ నారంగ్, భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, భారత అథ్లెటిక్స్ సమాఖ్య సీనియర్ ఉపాధ్యక్షురాలు అంజు బాబీ జార్జ్, వెటరన్ వాలీబాల్ ఆటగాడు రవికాంత్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "చాలా లోతుగా ఆలోచించి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. ఈ మధ్యకాలంలో యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సైబర్ క్రైమ్, డ్రగ్స్ సమాజానికి ఎంతో ప్రమాదకరం. క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్లే ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయి. తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలిచి పోరాటం చేసింది యువత. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లోనూ రాణించాలి. ప్రపంచంతోనే పోటీ పడాలి. ఈ లక్ష్యంతోనే క్రీడా విధానాన్ని రూపొందించాం.

**నూతన క్రీడా విధానాన్ని విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.**


తెలంగాణ ప్రజల జీవితాల్లో క్రీడలు అంతర్భాగం. 1956 ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత ఫుట్‌బాల్ జట్టులోని తొమ్మిది మంది హైదరాబాదీలే. స్వాతంత్ర్యం రాకముందు నుంచే తెలంగాణలో క్రీడా సంస్కృతి ఉంది. అనంతర కాలంలో మహ్మద్ అజహరుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్‌రెడ్డి వంటి క్రీడాకారులు రాష్ట్రానికి ఎంతో పేరు తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో అద్భుతంగా రాణిస్తున్న క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్, అథ్లెట్ జీవాంజి దీప్తిలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. క్రీడాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్రం కలిసి పనిచేయాలి. 2026లో ఖేలో ఇండియా క్రీడల నిర్వహణకు అవకాశమివ్వాలని కేంద్రాన్ని కోరాం" అని రేవంత్‌రెడ్డి వివరించారు. ఈ కాంక్లేవ్‌లో తెలంగాణ ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు వేణుగోపాలాచారి, క్రీడలు, యువజన సర్వీసుల ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, శాట్ ఎండీ సోనిబాలాదేవి తదితరులు పాల్గొన్నారు. క్రీడల్లో రాణించిన అగసర నందినికి రూ.5 లక్షలు, నిషిక అగర్వాల్‌కు రూ.3 లక్షలు, ధనుష్ శ్రీకాంత్‌కు రూ.10 లక్షలు.. పారా క్రీడాకారులు పవన్ కల్యాణ్, సాయి తేజలకు రూ.4.80 లక్షలు ఆర్థిక ప్రోత్సాహకాలను సీఎం అందించారు.

క్రీడా శిక్షణ కోసం ఒప్పందాలు

వివరాలు 2లో..

## పాతాళంలో దాక్కున్నా వదలం: పాక్‌కు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక

- పాతాళ లోకంలో దాక్కున్నా ఉగ్రవాదులను వదలం
- అవసరమైతే భారత్ కాళభైరవుడిలా మారుతుందని స్పష్టీకరణ
- 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని వెల్లడి
- పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని వెల్లడి



భారత్‌పై దాడి చేసే ఉగ్రవాదులు పాతాళ లోకంలో దాక్కున్నా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని అణచివేసేందుకు అవసరమైతే భారత్ 'కాళభైరవుడి' రూపం దాలుస్తుందని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ప్రపంచం

వివరాలు 2లో..

## రైతుల ఖాతాల్లోకి రూ.7000

### 'అన్నదాత సుఖీభవ'కు చంద్రబాబు శ్రీకారం!



- 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7,000 జమ
- ఏటా రూ.20,000 ఇస్తామన్న హామీలో భాగంగా తొలి విడత సాయం విడుదల
- ప్రకాశం జిల్లా, దర్శి మండలం వీరాయపాలెంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం
- వ్యవసాయానికి సాంకేతికతను జోడించి రైతులకు అండగా ఉంటామని వెల్లడి
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని ప్రకటన

వివరాలు 2లో..

## ఎంతటి ఉద్యమానికైనా పూనుకుంటాం..

### పోలవరం, బానకచర్ల సంగతి తేలుస్తాం



శనివారం ( ఆగస్టు 2 ) నగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విలాసవంతమైన జీవితం కోసం అధికారంలోకి రాలేదని.. ప్రజాసమస్యలు తీర్చడమే తమ ఎజెండా అని అన్నారు. తెలంగాణవాదం పేరు చెప్పి నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని అన్నారు.సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఢిల్లీ వెళ్లారు కాబట్టి బనకచర్ల ఆగిందని... బీఆర్ఎస్, టిడిపి కూడబలికి తెలంగాణ ప్రజలపై కుట్ర పన్నుతున్నారని అన్నారు.

గోదావరి కృష్ణ నదులపై గత కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులే తప్ప కొత్త ప్రాజెక్టులు కట్టలేదని... అలా కట్టి ఉంటే జలవివాదాలు వచ్చి ఉండేవి కావని... బనకచర్ల తెరపైకి వచ్చేదే కాదని అన్నారు భట్టి. ఆ దిశగా బీఆర్ఎస్ నాయకులు ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులకు రీ డిజైన్, దోపిడీ ఆలోచన తప్ప నీళ్లు పారించే ఆలోచన చేయలేదని అన్నారు. పదేళ్లలో చేపట్టిన ఏకైక ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును చిత్తశుద్ధితో పూర్తి చేయలేదని... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు సర్కార్ కృషి చేస్తోందని అన్నారు.గోదావరి నదిపై బీఆర్ఎస్ హయాం లో కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు కుంగి, కూలిపోయిందని... వృధాగా సముద్రంలోకి పోతున్న నీటిని వాడుకునేందుకు బనకచర్ల కడుతున్నామని ఏపీ ప్రభుత్వం తప్పుదోవ పట్టించే పనులు చేస్తోందని అన్నారు.తెలంగాణ వాదం పేరుతో గద్దెనెక్కి నీళ్లు రానీయలేదని.. నిధులు దోపిడీ చేసి ప్రజాస్వామ్యాన్ని బిఆర్ఎస్ కూని చేసిందని మండిపడ్డారు భట్టి. మా నీళ్ళు మాకు దక్కేవరకు మా ప్రాజెక్టులు పూర్తయ్యే వరకు బనకచర్ల జరగనియ్యమని అన్నారు. ఎంతటి ఉద్యమానికైనా పూనుకుంటామని.. పోలవరం, బనకచర్ల సంగతి తేలుస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలను కాపాడుకుంటామని అన్నారు.

వివరాలు 2లో..

### పనిమనిషిపై అత్యాచారం కేసు..

## మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు



- రూ. 10 లక్షల జరిమానా విధిస్తూ ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు
- బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశం
- దోషిగా తేల్చిన ప్రత్యేక న్యాయస్థానం

వివరాలు 2లో..

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ

- ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారని వెల్లడి
- ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు
- 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం



వివరాలు 2లో..

## కొడుకు పీటీఎంకు హాజరైన మంత్రి లోకేశ్



- కుమారుడు దేవాంశ్ చదువుతున్న స్కూల్‌కు వెళ్లిన మంత్రి లోకేశ్
- పాఠశాలలో నిర్వహించిన పేరెంట్-టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి
- అర్ధాంగి బ్రాహ్మణితో కలిసి వెళ్లిన ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకున్న లోకేశ్
- ఇలాంటి క్షణాలు చాలా ప్రత్యేకమని వ్యాఖ్య

వివరాలు 2లో..

# తెలంగాణ పోరాట స్ఫూర్తి ఆటల్లో చూపిద్దాం

- మొదటి పేజీ తరువాయి

అకాడమీలు, స్పోర్ట్స్ సైన్స్, ప్రతిభావంతుల గుర్తింపు కోసం ప్రణాళిక రూపొందించడానికి భారత క్రికెట్ మాజీ కెప్టెన్, టెన్విక్ వ్యవస్థాపకుడు అనిల్ కుంబ్లేతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో 238 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని 15 వేల మంది విద్యార్థుల్లో ప్రతిభావంతుల్ని టెన్విక్ గుర్తిస్తుంది. 50 కేంద్రాల్లో 10 క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వనుంది. షూటింగ్‌లో గగన్ నారంగ్‌తో.. షూటింగ్- స్పోర్ట్స్ సైన్స్‌లో అభినవ్ బింద్రాతో, ఫిఫా టాలెంట్ డెవలప్‌మెంట్ అకాడమీ కోసం ఏఐఎఫ్ఎఫ్‌తో, ఒలింపిక్ వాల్యూ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్, స్పోర్ట్స్ ప్రి, ఆస్పైర్ ఫర్ హర్ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం పాలకమండలిని ఏర్పాటు చేసింది. దీనికి సంజీవ్ గోయెంకా ఛైర్‌పర్సన్‌గా, ఉపాసన కొణిదెల వైస్ ఛైర్‌పర్సన్‌గా, యువజన సర్వీసులు.. క్రీడలు, యువజన సర్వీసుల ముఖ్య కార్యదర్శి, శాట్ ఛైర్మన్, కపిల్‌దేవ్, అభినవ్ బింద్రా, పుల్లెల గోపీచంద్, గగన్ నారంగ్, రవికాంత్‌రెడ్డి, బైచుంగ్ భూటియా, వీటా దానీ, అంజు బాబీ జార్జ్, కావ్య మారన్, మాజీ సలహాదారు పాపారావు, సాయ్ మాజీ డీజీ ఇంజేటి శ్రీనివాస్, శశిధర్‌లను సభ్యులుగా నియమించింది.

**ఐదు దశలుగా క్రీడా పాలసీ అమలు: మంత్రి శ్రీహరి**

క్రీడా పాలసీని ఐదు దశల్లో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. 'తెలంగాణ స్పోర్ట్స్ కాన్‌క్లేవ్'లో ఆయన మాట్లాడారు. 'క్రీడా విధానం అమలుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. దీర్ఘకాలిక దృష్టితో క్రీడల అభివృద్ధి, ఉపాధి మార్గాలు, క్రీడా వాతావరణాన్ని పెంచడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నాం. ఒలింపిక్స్‌లో తెలంగాణ కూడా ఉండాలనే లక్ష్యంతో పాలసీ ఉంటుంది. 2036 ఒలింపిక్స్‌లో ప్రతిభ కనబరిచేలా క్రీడాకారులకు శిక్షణ ఇస్తాం' అని మంత్రి పేర్కొన్నారు. స్పోర్ట్స్ అకాడమీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ.. క్రీడా పాలసీని ఐదు పిల్లర్లుగా తయారు చేశామన్నారు. కోచ్‌ల సమస్యలను కూడా ఇందులో పొందుపరిచామని తెలిపారు. రాబోయే రోజుల్లో క్రీడాకారులు, అభిమానులకు ఎలాంటి నష్టం జరగకూడని విధంగా ఈ పాలసీని తయారు చేశామన్నారు.

# మోదీని గద్దె దించేది కాంగ్రెస్సే

- మొదటి పేజీ తరువాయి

ఈ దేశానికి స్వాతంత్ర్యంతోపాటు రాజ్యాంగం, దళితులు, గిరిజనులకు రిజర్వేషన్లు తెచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ దేశం బాగోగుల కోసం శ్రమిస్తున్న పార్టీ కాంగ్రెస్ ఒక్కటే. నరేంద్రమోదీ ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో పడింది. రిజర్వేషన్లు ఎత్తేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత 11 ఏళ్ల పాలనలో సామాజిక న్యాయాన్ని పూర్తిగా విస్మరించారు. ఇలా దారి తప్పిన రాజకీయ నాయకులు, పార్టీలను సామాజిక న్యాయమార్గంలోకి తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది.

**త్యాగానికి ప్రతిరూపం సోనియా**

దేశం కోసం మహాత్మాగాంధీ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగాలు చేస్తే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు పదవులను త్యాగం చేశారు. 2004లో దేశమంతా సోనియాగాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకున్నా.. ఆమె మాత్రం ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్‌ను ప్రధానిని చేశారు. తర్వాత ప్రణబ్‌ముఖర్జీని రాష్ట్రపతిని చేసి తాను త్యాగానికి ప్రతిరూపమని నిరూపించుకున్నారు. రాహుల్‌గాంధీ కూడా కావాలనుకుంటే 2004లో కేంద్రమంత్రి, 2009లో ప్రధానమంత్రి అయ్యేవారు. కానీ పదవులను పార్టీ సీనియర్లకు అప్పగించి తాను మాత్రం కార్యకర్తగా పనిచేశారు.

**భాజపాకు 150 సీట్లు దాటనివ్వం**

మోదీని గద్దె దించే శక్తి రాహుల్‌గాంధీకి మాత్రమే ఉంది. మోదీ లేకపోతే భాజపాకు 150 సీట్ల కంటే ఎక్కువ రావని ఆ పార్టీ ఎంపీ నిశికాంత్ దూబే ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్‌గాంధీ నేతృత్వంలో మోదీకి వ్యతిరేకంగా పోరాడి.. భాజపాకు 150కి మించి ఒక్క సీటు కూడా రాకుండా కట్టడి చేస్తాం. భాజపా నాయకులు ఈ మాటను డైరీలో రాసి పెట్టుకోవచ్చు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసి.. సామాజిక న్యాయం సాధిస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# మతపరమైన లబ్ధికే కాంగ్రెస్ నాటకం

- మొదటి పేజీ తరువాయి

లబ్ధితోపాటు కేవలం రాజకీయాల కోసమే ఆ పార్టీ నాటకమాడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌పై ఆ పార్టీ తీరుకు నిరసనగా శనివారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద భాజపా ఓబీసీ మోర్చా చేపట్టిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ముస్లింలకు 12% రిజర్వేషన్లు తెస్తామంటూ మజ్లిస్ పార్టీ చెప్పుచేతల్లో కొనసాగి.. స్థానిక సంస్థల్లో బీసీలకున్న 34% రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించి వారికి అన్యాయం చేసిందన్నారు. అదే బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ఆరోపించారు.
ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరిగినట్లు, బీసీల జనాభా తగ్గినట్లు చూపిందని దీనివల్ల ఎవరికి న్యాయం జరిగినట్లో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. 42% రిజర్వేషన్లలో 10% ముస్లింలకు తీసివేస్తే బీసీలకు మిగిలేది 32 శాతమే అన్నారు. గతంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్ల కంటే కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు చెబుతున్న రిజర్వేషన్లు 2% తక్కువనే విషయాన్ని గుర్తించాలని కోరారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక 42% రిజర్వేషన్లను బీసీలకు మాత్రమే కల్పిస్తామని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడే బీసీ జనగణన ఎందుకు చేపట్టలేదో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పాలన్నారు.

**ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు తొలగించాలి**

స్థానిక సంస్థల రిజర్వేషన్లను అమలుచేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నా తెలంగాణ సర్కార్ అలా చేయకుండా నెపాన్ని కేంద్రంపై నెట్టడం తగదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే ముస్లింలకు ఇవ్వాలని భావిస్తున్న 10% రిజర్వేషన్లను తొలగించి.. మొత్తం 42% బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... రిజర్వేషన్లు 50% మించకూడదనే వాదన తప్పు అని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో 80% వరకు రిజర్వేషన్లు ఉన్నాయన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కు చిత్తశుద్ధి ఉంటే ఆర్టికల్ 340, కమిషన్స్ ఆఫ్ ఎంక్వైరీ 1952 చట్ట ప్రకారం కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు.
వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా తప్పకుండా అధికారంలోకి వస్తుందని.. దాన్ని అడ్డుకునేలా ఏదో ఒక వర్గానికి వ్యతిరేకమన్న
ముద్ర వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, సీనియర్ నేతలు బూర నర్సయ్యగౌడ్, బీబీ పాటిల్, కాసం వెంకటేశ్వర్లు, రామచంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రేమ్‌సింగ్‌రాథోడ్, కేఎస్ రత్నం, బండ కార్తీకరెడ్డి, ఓబీసీ మోర్చా తెలంగాణ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత ఓబీసీ మోర్చా నేత శ్రీనివాస్.. దున్నపోతులతో ధర్నాచౌక్ వరకు ర్యాలీ చేపట్టారు.

# కొడుకు పీటీఎంకు హాజరైన మంత్రి లోకేశ్

:ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు నారా దేవాంశ్ చదువుతున్న స్కూల్‌కు వెళ్లారు. పాఠశాలలో నిర్వహించిన పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) హాజరయ్యారు. అర్ధాంగి బ్రాహ్మణితో కలిసి వెళ్లిన ఫొటోను ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా షేర్ చేశారు. తన అధికారిక విధులకు విరామం ఇచ్చి మరీ తన కుమారుడి పాఠశాలకు వెళ్లి సమావేశంలో పాల్గొన్నారు. ఒక తండ్రిగా తన బాధ్యతను నిర్వర్తించడంతో పాటు, విద్యలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో చాటిచెప్పడానికే తాను ఈ సమావేశానికి హాజరైనట్లు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. "ప్రజా జీవితంలో తీరిక లేకుండా ఉన్న సమయంలో.. ఇలాంటి క్షణాలు చాలా ప్రత్యేకం. దేవాంశ్ నువ్వు చెప్పే ముచ్చట్లు తండ్రిగా సంతోషాన్నిస్తాయి. నిన్ను చూసి గర్వపడుతున్నా" అని లోకేశ్ ట్వీట్ చేశారు.

# రైతుల ఖాతాల్లోకి రూ.7000

## 'అన్నదాత సుఖీభవ'కు చంద్రబాబు శ్రీకారం!

ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీని నెరవేర్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేసింది. సూపర్ సిక్స్ పథకాలలో అత్యంత ముఖ్యమైన 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య రైతన్నలతో కలిసి ఆయన ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి తొలి విడతగా రూ.7,000 చొప్పున నేరుగా జమ చేశారు.
ఈ పథకం కింద రైతులకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.5,000, కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ వాటాగా రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ ఒక్క విడతలోనే రాష్ట్రంలోని రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి చేకూరుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించిన చంద్రబాబు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ఈ పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. "రైతుల కళ్లలో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలన్నదే నా కోరిక. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుండటం చెప్పలేని సంతృప్తిని స్తోంది," అని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతు లకు అందుబాటులోకి తెస్తామని, ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో అధ్యయనం చేసి సూచనలు అంది స్తామని భరోసా ఇచ్చారు. రైతులకు ఇతర పథకాల ద్వారా కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రిప్ ఇరిగేషన్‌కు రాయితీలను పెంచామని, ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, దీపం పథకం కింద ఏటా మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. పథకం అమలులో రైతులకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి కోసం ప్రత్యేక పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ (155251) ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు.

## పాతాళంలో దాక్కున్నా వదలం: పాక్‌కు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక

- మొదటి పేజీ తరువాయి

భారతదేశ రుద్ర రూపాన్ని చూసిందని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ, ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. మహాదేవుని ఆశీస్సులతో 'ఆపరేషన్ సిందూర్' విజయం సాధించిందని, ఈ విజయాన్ని కాశీ విశ్వనాథుని పాదాల చెంత సమర్పిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని దేశంలోని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం చూసి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. మన సైనికుల విజయాన్ని వారు ఓర్వలేకపోతున్నారు" అని ఆరోపించారు. ఉగ్రవాదులను ఏరివేయడానికి ఫలానా రోజు ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించడం మన సైన్యాన్ని, అమరవీరులను అవమానించడమేనని మోదీ పేర్కొన్నారు.
ఈ ఆపరేషన్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధాల శక్తిని ప్రపంచం చూసిందని మోదీ అన్నారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణుల కారణంగా పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని తెలిపారు. త్వరలో ఈ క్షిపణులను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మరోసారి దుస్సాహసానికి పాల్పడితే, యూపీలో తయారైన క్షిపణులే ఉగ్ర స్థావరాలకు సమాధానం చెబుతాయని హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని, మహాదేవుణ్ణి పూజించే ఈ దేశం, అవసరమైనప్పుడు కాళభైరవుడిగా మారడానికి వెనుకాడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## పనిమనిషిపై అత్యాచారం కేసు.. మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు

- మొదటి పేజీ తరువాయి

పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ బెంగళూరు ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అంతేకాకుండా రూ. 10 లక్షల జరిమానా విధించింది. బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

## పనిమనిషిపై అత్యాచారం కేసు.. మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు

- మొదటి పేజీ తరువాయి

ఈ అత్యాచారం కేసులో ఇటీవల విచారణ పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోష్ గజానన హెగ్డే, మాజీ ఎంపీని దోషిగా నిర్ధారించారు. నిన్న దోషిగా తేల్చిన సమయంలో, ఈరోజు శిక్ష ఖరారు చేయడానికి ముందు ప్రజ్వల్ రేవణ్ణ కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయస్థానం వెలుపల ఆయన విలపించారు. కేఆర్ నగర్‌కు చెందిన ఓ మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర పోలీస్ స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణ తనపై అత్యాచారం చేశాడంటూ ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ తరువాత ప్రజ్వల్‌పై మరికొన్ని అత్యాచార కేసులు కూడా నమోదయ్యాయి. ఈ కేసులో నిన్న ప్రజ్వల్‌ను దోషిగా తేల్చిన కోర్టు, నేడు శిక్షను ఖరారు చేసింది.

## ఎంతటి ఉద్యమానికైనా పూనుకుంటాం..

ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లో రెండు లక్షల జనం మునిగిపోకుండా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టాలని... లేదంటే పోలవరం ఆర్డినెన్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు భట్టి.

## మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు

- మొదటి పేజీ తరువాయి

వేసిన సంగతి తెలిసిందే. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన కోర్టు.. సురేఖపై ఆగస్టు 21 లోపు క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులను శనివారం ఆదేశించింది. కేటీఆర్ ఫిర్యాదు ఊహాగానాల ఆధారంగా ఉందని, సరైన సమాచారం లేదని, ఫిర్యాదు చేసిన పోలీసుస్టేషన్ పరిధి, ఇతర అంశాలపై సురేఖ తరఫు న్యాయవాది లేవనెత్తిన అభ్యంతరాలను కోర్టు తోసిపుచ్చింది.కేటీఆర్‌పై మంత్రి నిరాధార ఆరోపణలు చేశారన్న ఆయన తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించింది. ఫిర్యాదును స్వీకరించే అధికారం కోర్టుకు ఉందని పేర్కొంది. ఈ-పెన్ డ్రైవ్‌కు సెక్షన్ 65-బి సర్టిఫికెట్ అవసరమన్న వాదన ఈ దశలో అప్రస్తుతమని, విచారణ సమయంలో చట్టపరంగా పరిశీలిస్తామని న్యాయస్థానం తెలిపింది. పెన్‌డ్రైవ్‌లోని విషయాలను పరిశీలించే దశ ఇంకా రాలేదని, విచారణ సమయంలో పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ కేసుపై మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో స్పందిస్తూ.. న్యాయవ్యవస్థపై తనకు అపారమైన నమ్మకం ఉందన్నారు. 'ఈ కేసులు, కొట్లాటలు నాకు కొత్త కాదు. నా జీవితమే ఒక పోరాటం' అని పేర్కొన్నారు.

## అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు.బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు. మూడు దశల్లో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని ఆయన తెలిపారు.

**జాతీయ అవార్డు రావడంపై సంతోషం**

మహిళా సాధికారత ఆధారంగా తీసిన భగవంత్ కేసరి చిత్రానికి జాతీయ అవార్డు రావడంపై బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. పరిశ్రమలు, అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

# రేషన్ కార్డుల పంపిణీ వాయిదా

**ఆత్మకూర్ ఎస్:**
నేడు మండల కేంద్రంలో నిర్వహించి తలపెట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కందల వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన తేదీలను త్వరలో తిరిగి ప్రకటిస్తామని తెలిపారు. లబ్ధిదారులు, మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు.

# ఈనెల 6న వంటలు బంద్

- ఎంఈఓ కు సమ్మె నోటీసు అందజేత
- వంట కార్మికులను తొలగించకుండా ఉత్తర్వులు జారీ చేయాలి: విజయలక్ష్మి




**సి కె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి:** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 6 వ తేదీన వంటలు బంద్ చేసి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వంట కార్మికులు తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. ఈ మేరకు శనివారం కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామికి కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఎంఈఓ తో సమావేశమై మండలంలో వంట కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో వంట కార్మికురాలుపై హెచ్ఎం ఆరోపణలు చేయడంతో కార్మికురాలతో మాట్లాడి ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ను డిమాండ్ చేశారు. ఈశ్వర మాదారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి కారణాలు లేకుండా తొలగించారని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులను రాజకీయా ఇతరత్రా కారణాలవల్ల తొలగిస్తున్నారని అలా తొలగించకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంఘం మండల అధ్యక్షురాలు నెల్లూరు కోటమ్మను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, సంఘం మండల కార్యదర్శి మండవ కృష్ణకుమారి పాల్గొన్నారు.

## పేద కార్మికుడి కుటుంబానికి భారీ ఆర్థిక సహాయం అందించిన, మాజీ ఎంపీపీ శ్రీనివాస్



**ఆగష్టు 02 ( సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండల కేంద్రానికి చెందిన బాసం రాజు మృతి చెందిన ఘటన, చేగుంట పట్టణానికి చెందిన భాసం రాజు అనే వ్యక్తి ఎలక్ట్రానిక్ వర్కర్ గా పనిచేయడం జరుగుతుంది, అతను కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతున్నాడు వైద్యం నిమిత్తం కొరకు కొంతో గొప్పొ అవసరం నిమిత్తం ఎలక్ట్రికల్ గా జీవనం సాగిస్తున్నాడు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి రాజు, ఇంట్లో పుటగడవక ఎలక్ట్రానిక్ పనిచేసేవాడు అనారోగ్యంతో ఉన్న వ్యక్తి, రాజు అటాస్మాత్తుగా మరణించాడు విషయం తెలుసుకున్న చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ వారి కుటుంబాన్ని పరమర్శించి తక్షణ సహాయంగా, రూ 100,000 లక్ష ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి సహకారం అందించి ఒక పెద్దన్న దిక్కుగా నిలిచాడు, ఆలాంటి మనసున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ కు దేవుని ఆశీస్సులు ఉండాలని వారి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, వేణు, నాగరాజు, కృష్ణమూర్తి, శ్రీను, జనార్దన్ గౌడ్, శ్రీను, సిద్ధి రాములు, పాల్గొన్నారు

# ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజుఆగస్టు 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ మండల పరిధిలో వెలివేర్తి గ్రామానికి చెందిన శ్రీ ఇంజమూరి అండాలు ఈ రోజు అనారోగ్యంతో హైద్రాబాద్ లోని హాస్పిటల్ లో మరణించడం జరిగింది. నాగయ్య గారు అనారోగ్యంతో గత 15 సంవత్సరాలుగా బాధపడుతు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉన్నారని సమాచారం తెలిసిన వెంటనే %ూజీ=% ఫౌండేషన్ అధినేత 5000/-రూపాయలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో , వెలివేర్తి గ్రామ ప్రముఖులు, యువత పాల్గొన్నారు.

# ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలి ....

- ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు
- పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి
- సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం
- కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్టిఐ కమీషనర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -02:** ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలని ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు అన్నారు.
కలెక్టరేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టిఐ సంబంధిత రిజిస్టర్ లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు.
పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లిప్తత తొలగించాలనే ఉద్దేశ్యంతో జిల్లాల్లో పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు.
ఆర్టిఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి కార్యాలయాన్ని పరిశీలించామని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారటి ల పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.
2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో 4(1) బి చార్ట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తున్నామని అన్నారు.
అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు.
సంతాన సాఫల్య కేంద్రాలలో జరుగుతున్న అక్రమాల గురించి ఇటీవల వార్తలు వస్తున్నాయని, సమాచార హక్కు చట్టం ప్రకారం జిల్లాలో ఎన్ని సంతాన సాఫల్య కేంద్రాలు ఉన్నాయి, వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, నిబంధనలు పాటిస్తున్నాయా వంటి సమాచారం ప్రజలు తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు.
సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్లు ఆగవు



- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**సి కె న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నాకూడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షలు ఇస్తుందని తెలిపారు.

కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని ఇది తుది దశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్దిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయన్నారు.

ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఒక దశ దిశ లేకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందని వీటిలో చాలా వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని కనీస వసతులు కూడా లేవని అన్నారు. వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్దిదారులకు కేటాయించబోతున్నామని తెలిపారు.

భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబందించినవే ఉన్నాయని ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పురాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచామన్నారు.

# స్నేహమే జీవితం

**సి కె న్యూస్ ఆగస్టు 2 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

తారతమ్యం లేని గమ్యం
ఆది అంతం లేని బంధం
ప్రాణమిచ్చే స్నేహ హస్తం
వీడిపోని ప్రేమ బంధం
స్నేహమే జీవితం
స్నేహమే శాశ్వతం
స్నేహమే సుందరం
స్నేహమే మందిరం
బందాలు ఎన్నున్నా
బాదలెన్ని పడుతున్నా
ఎవరున్న లేకున్నా..
ఎందరిలో నీవున్నా
నీవెంటే నేనంటూ
నడిపించు ఈ స్నేహం
స్నేహమే జీవితం
స్నేహమే శాశ్వతం
స్నేహమే సుందరం
స్నేహమే మందిరం
కవి రాయని కావ్యం
స్నేహం
కల్మషమే లేనిది స్నేహం
కాలాలు మారినగాని
కరిగిపోదు ఈ స్నేహం
చిరకాల బంధం స్నేహం
చిత్రమైన లోకం స్నేహం
స్నేహమే జీవితం
స్నేహమే శాశ్వతం
స్నేహమే సుందరం
స్నేహమే మందిరం
భాల్యంలో బడిలోన
చిలిపితనపు దారుల్లో
యవ్వనపు చాయల్లో
కాలేజీ చదువుల్లో
ఒకరికొకరు తోడుగనిలిచె
నమ్మకమే ఈ స్నేహం
ఒడుదొడుకులు ఎన్నున్నా
ఓదార్పు మాటే స్నేహం
స్నేహమే జీవితం
స్నేహమే శాశ్వతం
స్నేహమే సుందరం
స్నేహమే మందిరం

**డా.పల్లెర్ల నిరంజన్ రెడ్డి**

## మండలంలో శాంతి భద్రతల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని %జ X% గారిని కోరిన మండల బిజెపి నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఈరోజు ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో %జ × ూ%.లింగయ్య గారిని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు, ఈ సందర్భంగా గ్రామంలో మండలంలో శాంతి భద్రతల విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని %జ ×% గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బల ఇంద్రారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరిగౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారి సత్యనారాయణ, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, బూత్ అధ్యక్షుడు లోడి వెంకటయ్య,బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్ మండలం సోషల్ మీడియా కన్వీనర్ బండారి సాయికుమార్ బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్ పాల్గొన్నారు

## వడ్డే బోయిన వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైల్ల .

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 2.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కంచనపెల్లి గ్రామంలో వడ్డేబోయిన లచ్చమ్మ మరణించడంతో వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గౌరవ మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఆయన వెంట మండల నాయకులు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెలిగండ్ల లో ఘనంగా తల్లి పాల వారోత్సవాలు.

**ప్రకాశం జిల్లా, వెలిగండ్ల, ( సీ కే న్యూస్)ఆగస్టు 02:**వెలిగండ్ల మండల పరిధిలోని తాడివారిపల్లి అంగన్వాడి కేంద్రంలో శనివారం నాడు తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వెలిగండ్ల మండలం అంగన్వాడి ఐసీడీఎస్ సిడిపిఓ ఆషాబేగం మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవి, బిడ్డ ఎదుగదలకు ఎంతో సహకరిస్తుందని అన్నారు. తల్లి పాల వలన బిడ్డలు అనారోగ్యాల నుండి కాపాడుకోవచ్చు అన్నారు. కచ్చితంగా తల్లులు తమ బిడ్డలకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని అన్నారు. ఈ



కార్యక్రమం ఐసిడిఎస్ అంగన్వాడీ సూపర్వైజర్ కృపావరం,మేరీ ఉషశ్రీ ,అంగన్వాడీ కార్యకర్తలు సామ్రాజ్యం , ఈశ్వరి మరియు గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నయా ఈద్గా ఇంచార్జీగా అబ్బు నియామకం

- సహాయకులుగా సయ్యద్ యండి అక్తర్, మౌలానా, ఎండి పాషా మియా, షేక్ అహ్మద్,



**సి.కే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్, వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గా(ముస్లిం స్మశానవాటిక)కు సైయద్ ముబషీర్(అబ్బు) నీ నూతన ఇంచార్జీగా జవహర్ నగర్ ముస్లిం కమిటి నియమించిందని ప్రకటించారు. సహాయకులుగా సైయద్, మహ్మద్ అక్తర్, మౌలానా ఉంటారని వెల్లడించారు. అదేవిధంగా ఇకమీదట యూసూఫ్ ఖాద్రీ రెచ్చగొట్టేలా ప్రవర్తించిన, అక్రమంగా ఈద్గాలోకి ప్రవేశించి, అంత్యక్రియలు అడ్డుకొనే ప్రయత్నాలు చేసిన, ఈద్ఘ పేరుతో ఎలాంటి అక్రమాలకు, వసూళ్ళకు పాల్పపడిన మరియు నూతన ఇంచార్జీగా కొనసాగుతున్న అబ్బును, సహాయకులను బెదిరింపులకు గురిచేసిన చట్టరిత్యా ముస్లిం కమిటీ చేపట్టే చర్యలకు బాద్యుడు కాగలవని ఈ సందర్భంగా యూసూఫ్ ఖాద్రీకి గుర్తుచేశారు. ఇప్పటికైన తన అహంకార పూరితమైన దోరణిని వదులుకొని, నయా ఈద్గా ఇంచార్జ్ అబ్బుకు, సహాయకులకు సహాయ సహకారాలు అందించాలని మద్దతుగా నిలబడాలని ఈ సందర్భంగా సూచించారు.

# ముస్లిం, ఈద్గా కమిటీల నుండి యూసూఫ్ ఖాద్రీ తొలగింపు

**ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించిన జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ మరియు పురాణ-నయా ఈద్గాల కమిటీలు**



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్, వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గాకు ఇంచార్జీగా కొనసాగిన మహ్మద్ యూసూఫ్ ఖాద్రీ అనే వ్యక్తిని ముస్లిం, ఈద్గా కమిటీల నుండి తొలగిస్తున్నట్లుగా జవహర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మరియు పురాణ-నయా ఈద్గా కమిటీలు శుక్రవారం రోజు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఇకమీదట నయా ఈద్గాకు మహ్మద్ యూసూఫ్ ఖాద్రీ అనే వ్యక్తికి ఎలాంటి సంభందం ఉండదని ముస్లిం, ఈద్గా కమిటీల అధ్యక్షులు మహ్మద్ పాషామియా, పురాణ ఈద్గా ఇంచార్జ్ షేక్ అహ్మద్ ప్రకటించారు. గత సంవత్సన్నర కాలంగా మహ్మద్ యూసూఫ్ ఖాద్రీ అనే వ్యక్తి తన వ్యక్తగత స్వార్థ ప్రయోజనాల కొరకు అనుసరించిన విధానాలపై రెండు కమిటీలకు చెందిన ప్రతినిధులు 2025, ఆగష్టు-1 న టి.కాలేషా అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. రెండు సంవత్సరాల కిందట నయా ఈద్గా అభివృద్ధి పేరిట కమిటీలకు తెలుపకుండా ఈద్గాలో మట్టి తవ్వకాల తోపాటు అక్రమాలకు పాల్పడుతున్నారని కొంతమంది ముస్లిం యువకులు ముస్లిం కమిటీ దృష్టికి తెచ్చారని గుర్తుచేశారు. దీనిపై విచారణ చేపట్టే లోపలే కొంతమంది ముస్లిం యువకులు అప్పటి బీఆర్ఎస్ మంత్రిపై ఒత్తిడి తెచ్చి, అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పపడినందుకు స్థానిక జవహర్ నగర్ పోలీసు స్టేషన్ లో యూసూఫ్ పై కేసు నమోదు చేసి, జైలుకు పంపించారని గుర్తుచేశారు. అలాంటి సమయంలో ముస్లిం కమిటీ యూసూఫ్ కు మద్దతుగా నిలబడి, ఆయనపై పెట్టిన కేసును తప్పుడు కేసుగా ప్రకటించి, ఖండించడం జరిగిందని తెలియజేశారు. నిజనిర్ధారణ చేయకుండా యూసూఫ్ ఖాద్రీపై ముస్లిం కమిటి తరపున ఎలాంటి క్రమ శిక్షణ చర్యలకు పాల్పడబోమని ముస్లిం యువకులకు, వీరికి వెన్నంటి ఉన్న పెద్దలకు మీడియా పరంగా ఆనాడే స్పష్టం చేశామని గుర్తుచేశారు. అంతేగాక ఆయన ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో తనను తాను నిజాయితీ పరుడిగా నిరుపించుకునే వరకు ముస్లిం కమిటీలో ఎలాంటి బాద్యతలు ఆయనకు అప్పగించడం జరగదని వెల్లడించడం జరిగిందని తెలియజేశారు. ఎవరైతే తనను జైలుకు పంపించారో వారిపై ఆయన వ్యక్తిగతంగా రెచ్చగొట్టే, కక్ష్య పూరితమైన చర్యలకు పాల్పపడ్డారని, అదేవిధంగా ఇప్పటికైనా తన వ్యక్తిగత పనివిధానం మానుకొని, జవహర్ ముస్లిం ప్రజల అభివృద్ధికి పాటుపడాలని సూచించిన ముస్లిం కమిటీ నాయకత్వాన్ని, ప్రశ్నించే సభ్యులపై దౌర్జన్యానికి పాల్పపడ్డారని అన్నారు. కమిటి అవగాహనకు విరుద్ధంగా గ్రూప్ పనివిధానంతో భయాందోళనకు గురిచేశాడని ఆరోపించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రశాంతంగా ప్రార్ధనలు జరగడానికి సహకరించాలని కమిటి సూచిస్తే, వాటిని బేఖాతరు చేశాడని, చివరకు పోలీసు స్టేషన్ లో అతనిపై ఫిర్యాదు చేసిన తర్వాత ఎలాంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా ప్రార్థనలు సజావుగా జరిగిన విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మరోసారి స్థానిక పోలీసు అధికారులకు, పోలీసులకు ముస్లిం కమిటీ పెద్దలు ధన్యవాదాలు తెలియజేశారు. బుదవారం రోజు ఒక సామాన్య నిరుపేద కుటుంబంలో చనిపోయిన ఒక మృతుడి అంత్యక్రియల సందర్భంగా బొందను తవ్వే వ్యక్తిని అడ్డుకొని, వారి నుండి బలవంతంగా 1000 రూపాయలు వసూలు చేశాడని, పైగా ప్రజలు, ప్రజా సంఘాలు పోరాడి సాదించిన నయా ఈద్గాను తన సొంత వ్యక్తిగత ఆస్తిగా బావించి, నకిలీ ఈద్గా చందా రషీదులను ముద్రించి, అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్న క్రమంలో అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని ముస్లిం కమిటి అధ్యక్షులు మహ్మద్ పాషామియాతో పాటు టి.కాలేషా, షేక్ అహ్మద్, ఖాన్ సాబ్, షేక్ హబీబ్, అఫ్జల్, ఎం.డి.మౌలానా, సోహెల్, షేక్ సలావుద్దీన్ ప్రకటించారు.

## ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 2.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ. ఆగస్టు 11న చలో వరంగల్ లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఒక పత్రికా ప్రకటనలో మీడియాతో. మాట్లాడుతూ.

వరంగల్లో జరగబోయే మహాపాదయాత్ర ను ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర కమిటీ ఆదేశానుసారము.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరగబోయే మహాపాదయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్రంలోని 33 జిల్లాల తొలి.మలిదశ. ఉద్యమకారులు కళాకారులు మహా పాదయాత్రలో పాల్గొని ఉద్యమకారుల ఐక్యతను చాటాలని. ఈ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.

ఈ మహా పాదయాత్రను ఉదయం 11 గంటలకు వరంగల్ లోని వేయి స్తంభాల గుడి నుండి ప్రారంభమై ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఏకశిలా పార్కు హనుమకొండ వద్ద ముగుస్తుందని ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మీడియాతో మాట్లాడినారు.

## నేటి యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి.

**ఏటీసీ పోస్టల్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మణుగూరు ప్రతినిధి సాయి కౌశిక్ ఆగష్టు 02,**



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏ టి సి పోస్టర్ ను శనివారం వినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమితి సింగారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఐటిఐ లో ఒక ఏటిసి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఏటీసీలో నేటి యువతకు కావలసిన ఆధునిక సాంకేతిక కోర్సులు ఏర్పాటు చేశారన్నారు. ఆ కోర్సులకు సంబంధించిన ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న టీ గెట్ లో భాగంగా యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏటీసీల్లో ఆధునిక సాంకేతిక శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ఇటువంటి అవకాశాలను నేటి యువత సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి శ్రీనివాసరావు, మణుగూరు ప్రభుత్వ ఐటి ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి రవి, ఏటీవోలు ఎం శ్రీనివాసరావు జి వి కృష్ణారావు ఏ నరసయ్య, శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరినాకి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగష్టు 02,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జైలులో ఉన్న ముద్దాయిల కేసులను దశలవారీగా , రోజు వారిగా సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని, వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు వెంట వెంటనే అమలు పరచాలని తెలిపారు. పాత పెండింగ్ కేసులలో సాక్ష్యాలను తీసుకొని రావాలని, నూతనంగా నమోదైన కేసులలో వెంటనే ఛార్జ్ షీట్స్ దాఖలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్ , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఏం. రాజేందర్ ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవి కుమార్ సుపరీ%శీ%టెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు , ఏ.ఎస్పీ .విక్రమ్ కుమార్ సింగ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఏ పి పి లు, జిల్లాలోని డిఎస్పీ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు ఫారెస్ట్ అధికారులు ,ఎక్సైజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు నోడల్ ఆఫీసర్, కోర్టు లైజాన్ ఆఫీసర్లు,పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# విద్యారంగా సమస్యలు పరిష్కరించాలి



- **బహుజన విద్యార్థుల భవిష్యత్తుని నాశనం చేస్తున్న ప్రభుత్వాల వైఖరి నశించాలి.**
- **బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఎస్ఎఫ్ఐ ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాజశేఖర్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగష్టు 02,**బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బిఎస్ఎఫ్ఐ కొత్తగూడెం జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు విద్యారంగ సమ స్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని బహుజన విద్యార్థి విద్యార్థుల భావితరాల భవిష్యత్తును అంధకారంలో నెట్టివేస్తుందని. తక్షణమే విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు విడుదల చేయాలని. హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని. గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని. నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజశేఖర్ మరియు జిల్లా అధ్యక్షులు సిలుముల అజయ్ పాల్గొని నూతనంగా జిల్లా కమిటీ లోకి భద్రాచలం. తుమ్ముగూడెం. చర్ల. వెంకటాపురం. వాజేడు. మండలాల అధ్యక్ష ఉపాధ్యక్షులను విద్యార్థి నాయకులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా ఎన్నిక కాబడిన నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ బహుజన విద్యార్థిని విద్యార్థుల అభ్యున్నతకై పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రధానంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బహుజన సామాజిక వర్గాల పిల్లల భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. లేనియెడల బహుజన కులాల విద్యార్థినీ విద్యార్థులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి స్థానిక సంస్థల ఎన్నికల్లో చెబుతారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు మరియు జిల్లా కమిటీ వారు పాల్గొన్నారు

# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**సికె న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం, ఆగస్టు -02:**




పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

ఎర్రుపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్, శనివారం సందర్శించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి ములుగుమాడు రీ సర్వే ప్రక్రియ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు..

**గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి. పాటిల్..**





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగష్టు 02,**

వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం లో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు.

నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ...**

ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది మరియు ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు.

భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు..

## మైనార్టీ విద్యార్థులను సన్మానించిన రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ షఫీ ఉల్లా ఖాన్



**ఆగష్టు 02 ( సీ కే న్యూస్) చేగుంట** మైనార్టీ కళాశాలలో టీజిఎంఆర్ఇఐఎస్ సెక్రెటరీ షఫీ ఉల్లా ఖాన్ పాఠశాల నిర్వహించిన పాఠశాల తల్లిదండ్రులకు సమావేశంలో పాల్గొన్నారు, , రాష్ట్రంలో ఉన్న మైనార్టీ పాఠశాలల పనితీరుపై, పాఠశాలలో ఉన్న సమస్యలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. దీనితో పాటుగా తల్లిదండ్రులకు పిల్లలను రెసిడెన్షియల్ లో 100% హాజరు ఉండేలా చూడాలని,విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ఉపాధ్యాయులు,లెక్చరర్స్,తోపాటుగా తల్లిదండ్రులను కూడా ముఖ్య పాత్ర అని తెలిపారు. విద్యార్థులు 100% పాఠశాలలోనే ఉన్నప్పుడు వాళ్ల యొక్క ప్రగతి అనేది మెరుగుపడుతుందని,క్రమశిక్షణ అలవాటు అవుతుందని, రాబోయే సమాజంలో గొప్ప పౌరులుగా ఉంటారని వివరించారు.

ఈ కార్యక్రమం లో భాగంగా%ు+వీ=జీజ +%-1 లో 2004 -2005 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ మంచి ఫలితాలు సాధించిన 15 మంది విద్యార్థినీలను వారి యొక్క తల్లిదండ్రుల సమక్షంలో ప్రిన్సిపల్ ఆర్. సురేఖ గారు విద్యార్థులకు చిరు సత్కారాన్ని అందించారు.ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ విద్యార్థినిలు సాధించిన ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడానికి అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని, పిల్లల యొక్కహాజరు100% ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల బృందం మరియు తల్లిదండ్రులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# తల్లాడ లో పాక్సో కేసు నమోదు

**తల్లాడ ఆగష్టు 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

మండల కేంద్రమైన తల్లాడ లో ఓ మైనర్ మహిళను మహిళ ఇంటికి వెళ్లి ఓ యువకుడు మీ అమ్మాయి ని నాకు ఇచ్చి వివాహం చేస్తారా లేదంటే కత్తితో కోసుకుంటానని బెదిరించి వేధింపులకు పాల్పడడంతో బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తల్లాడ ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకెళితే ఆంధ్ర ప్రాంతానికి చెందిన మనోహర్ అనే యువకుడు గత పది సంవత్సరాల క్రితం తల్లాడకు వచ్చి గన్ని సంచుల వ్యాపారం చేస్తున్నాడు. తల్లాడకు చెందిన మైనర్ బాలిక తల్లిదండ్రులు హోటల్ నడుపు కుంటూ జీవనం కొనసాగిస్తుండగా ఆంధ్ర ప్రాంతాన్ని చెందిన మనోహర్ కత్తితో హోటల్ దగ్గరికి వెళ్లి మీ అమ్మాయి ని నాకు ఇచ్చి పెళ్లి చేయండి లేదంటే కత్తితో కోసుకుంటానని లేదంటే చంపుతానని బెదిరించినట్లు తెలిసింది. ఈ విషయం పై తల్లాడ ఎస్సై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జంగారెడ్డిగూడెం పారిజాత,,గిరిప్రదక్షిణ,, చేసిన భక్తులు



జంగారెడ్డిగూడెం సి కే న్యూస్ : గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం టౌన్ అండ్ మండలం జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండలలో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతికరమైన శనివారం కావడంతో ఈరోజు ఏకూవా జామున నుండే శ్రీ స్వామివారి సుప్రభాత సేవ తోమల సేవ ఆరాధన తీర్థప్రసాద గోష్టి అనంతరం భక్తులు దర్శనం ఇచ్చిన్నారు. శనివారం ఉదయం నుండి భక్తులు పారిజాత,,గిరి ప్రదక్షిణ,, తండోపు తండాలుగా భక్తులు వేలాది సంఖ్యలో శ్రీ స్వామి వారి గోవింద నామస్మరణతో ఏడుకొండల చుట్టూ,,గిరిప్రదక్షిణ,, వేలాది సంఖ్యలో భక్తులు చేసిన్నారు భక్తులు వీరికి శ్రీ స్వామి వారి పేరున(స్టిక్కర్, కంకణం,) కట్టిన భక్తులు,,గిరిప్రదక్షణ,,చేసిన వారికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు ప్రత్యేక ప్రసాదం ఏర్పాట్లు ప్రత్యేక అన్న ప్రసాదం ఏర్పాట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ ఏర్పాటు చేసినారు ఈరోజు అన్నదాతలుగా

శనివారం జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు శ్రీ సత్య గణేష్ చౌదరి మంజుష వీరికి ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్, ఆచార్యులు రిషికేష్, కుమారాచార్యులు రాఘవాచార్యులు శ్రీ స్వామివారి వస్త్రాలు శ్రీ స్వామివారి ప్రసాదాలతో, వేద పండితుల ఆశీస్సులతో సన్మానించారు ఈరోజు ఆలయంఆదాయం, పూజ టికెట్లు ద్వారా 19,780=00 రూపాయలు విరాళాల ద్వారా 41,516=00 రూపాయలు ప్రసాదాలు ద్వారా 39,780 మొత్తం 1, 01,076=00 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్, తెలియజేశారు ఈరోజు ఆలయానికి అభివృద్ధి కమిటీ సభ్యులు పేరిచర్ల జగపతి రాజు, దండు ధనరాజు, గొట్టుముక్కల భాస్కర్ రాజు,కూచిపూడి రమేష్, పనింద్ర గారు, మొదలవారు పాల్గొన్నారు.

## అధికారుల తప్పిదాలతోనే దివ్యాంగుల పెన్షన్ నిలిపివేత

- డీఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బీసీ నాగరాజు




ఎమ్మిగనూరు, సి కే న్యూస్ రాష్ట్రంలో అనేక మంది దివ్యాంగుల పెన్షన్ నిలిపివేతకు ప్రభుత్వ సర్ఫ్ (డిఆర్డీఏ), మండల పరిషత్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది తో కొంత మంది వైద్య అధికారులు కారణమని రాష్ట్ర దివ్యాంగుల సాధికారికత ఫారం (డీఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు బీసీ నాగరాజు ఆరోపించారు. శనివారం స్థానిక డీఈఎఫ్ కార్యాలయంలో మీడియా తో నాగరాజు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 .60 లక్షల మంది కి దివ్యాంగుల పెన్షన్ వస్తుంది. ఇందులో దాదాపు 25 వేల మంది పెన్షన్లు హోల్డ్ లో ఉన్నాయి. ఇంకా 1.25 లక్షల మంది పెన్షన్లు విచారణలో ఉన్నట్లు తెలిపారు. ఆయా శాఖలలో పని చేస్తున్న అధికారులు దివ్యాంగుల కు రీ వెరిఫికేషన్ కు సంబంధించిన నోటీసుల జారీలో తప్పులు జరిగాయి. శారీరక, అర్థో, ముగ,చెవిటి, గుడ్డీ,మానసిక పిచ్చి తదితర సమస్యలను తప్పుగా చూపించడం వల్ల నేడు లక్షలాది మంది దివ్యాంగుల పెన్షన్ కోల్పేయే అవకాశం ఉంది. నోటీసులు జారీ చేసే సచివాలయ సిబ్బంది శారీరక వికలాంగులకు మూగ,చెవుడు కింద నోటీసులు ఇచ్చారు. సమస్య ఒకటి ఉంటే మరో సమస్య ఉన్నట్లు నోటీసులు ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. దీనికి తోడు మెడికల్ బోర్డు వైద్యులు కూడా సరిగ చెక్ చేయడం లేదని దీంతో దివ్యాంగుల పెన్షన్ నిలిపివేత కు కారణమైందన్నారు. ఇప్పటికైనా రీ వెరిఫికేషన్ నోటీసులను ను సవరించి మెడికల్ బోర్డు వారు హోల్డ్ లో ఉంచిన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనల లు చేపడుతామని హెచ్చరించారు.

## సైబర్ క్రైమ్ మోసాల పట్ల అవగాహన




మహబూబాబాద్ జిల్లా బయ్యారం సి కే న్యూస్ బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను, సైబర్ క్రైమ్ మోసాల పట్ల అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజమణి,ఎన్ఎస్ఎస్ పిఓకె సంతోష్,అధ్యాపకులు ఏవిఎన్ రాజు, కుమారస్వామి, స్నేహ,వెంకటలక్ష్మి,రాములు, బిక్షం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల సదనం పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- చిన్నారులకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్ కు ప్రణాళిక సిద్ధం చేయాలి
- బాల సదనంలోని పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -02:బాలల సదనంలో ఉన్న పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

శనివారం ఖమ్మం నగరంలోని బాల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలల సదనంలో సుందరీకరించిన ప్రాంగణాన్ని, వాలీబాల్, షటిల్ కోర్టు వద్ద ఆడుకునే ప్రదేశంలో రాళ్లు లేకుండా చూడాలని, ఇంకా మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

శిశుగృహలోని పసిపాపలతో కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. బాలల సదనంకు అర్హులు ఎవరైనా పిల్లల దత్తత కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పిల్లలను దత్తత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. శిశు గృహలో సంవత్సరం నిండిన చిన్నారి బర్త్ డే సందర్భంగా చిన్నారితో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు.

అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ భారతరాణి లతో కలిసి కలెక్టర్ బాలల సదనం పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం ద్వారా భవిష్యత్తులో ఏదైనా అనారోగ్య పరిస్థితులు వస్తే ఆసుపత్రిలో మంచి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం 10 లక్షల వరకు వైద్యానికి చెల్లిస్తుందని, ఆరోగ్య శ్రీ కార్డు జీవితాంతం ఉపయోగపడుతుందని అన్నారు.

బాల సదనంలో ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడికి సంబంధించి డాక్యుమెంట్, ఇతర రికార్డులు జాగ్రత్తగా లాకర్ లో భద్రపర్చాలని అన్నారు. బాల సదనం నుంచి వెళ్ళే సమయంలో పిల్లలకు వారి డాక్యుమెంట్లు పూర్తిగా ఒక ఫోల్డర్ లో పెట్టీ అందించాలని అన్నారు.

ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలని, మనం భయపడితే కష్టం ఇంకా భయపెడు తుందని, ధైర్యంగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. చదువుతో మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను రెనోవేట్ చేస్తూ అక్కడ కౌన్సెలింగ్ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.

బాలల సదనంలోని పిల్లలకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్ వెళ్లేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సి.డబ్ల్యూ.సి. చైర్ పర్సన్ భారత రాణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు మంచి మనస్సు ఉన్న కలెక్టర్ లు రావడం మన అదృష్టం అని అన్నారు. యూ.పి.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలో జిల్లా కలెక్టర్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించారని, కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.

పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని, బాలసదనంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజానికి మేలు చేసేలా తయారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సి.డి.పి.ఓ., డిసిపిఓ విష్ణువందన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ క్రికెట్ బ్రోచర్ విడుదల చేసిన గుర్రం కాంతారావు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ఆగష్టు 02 ఖమ్మంలోని ప్రైవేట్ పాఠశాలలో రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ రోలింగ్ ట్రోఫీ పోటీల బ్రోచర్‌ను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘ అధ్యక్షుడు గుర్రం కాంతారావు శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి యువతీ యువకులు సెల్‌ఫోన్లు, గంజాయి, మత్తు పదార్థాల వంటి వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో చదువుకోమని ఇస్తున్న అవకాశాలను కొంతమంది యువత దుర్వినియోగం చేస్తూ తల్లిదండ్రులకు, సమాజానికి మచ్చ తెస్తున్నారని అన్నారు. అందువల్ల చదువుతో పాటు వ్యాయామం, క్రీడలవైపు యువత దృష్టి మళ్లించాలన్నారు. మంచి స్నేహితులు, మంచి అలవాట్లు, సమయానికి విలువ తెలిసే జీవిత శైలితోనే నిజమైన విజయం సాధించవచ్చని ఆయన సూచించారు. ఈ తరహా క్రీడాపోటీలు విద్యార్థులకు ఉత్సాహాన్ని, క్రమశిక్షణను కలిగిస్తాయని చెప్పారు.

## నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడిన రాజ్ గోపాల్ రెడ్డి..

నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడి మరో మారు మానవత్వం చాటుకున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..








సికె న్యూస్ ప్రతినిధి:మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల రమేష్ గౌడ్ కి హృదయ స్పందన(%ఎముఖీదీమ్ఫ్%) తక్కువ ఉండటంతో అత్యవసరంగా పేస్ మేకర్ అమర్చాల్సిన అవసరం పడింది..చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలా అని ఆలోచిస్తుండగా గ్రామానికి చెందిన వ్యక్తులు రమేష్ పరిస్థితిని రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు..విషయాన్ని తెలుసుకున్న రాజ్ గోపాల్ రెడ్డి ఆసుపత్రికి అయ్యే లక్ష రూపాయలు అందజేసి ఆ నిరుపేద కుటుంబాన్ని నిలబెట్టారు.. రాజ్ గోపాల్ రెడ్డి ఆపదలో సహాయం చేసి ప్రాణం నిలబెట్టడంతో ఆ నిరుపేద కుటుంబం చేతులెత్తి నమస్కరిస్తు జీవితాంతం రుణపడి ఉంటామంటున్నారు..

## చిరు వ్యాపారుల షాపులను తొలగించొద్దు ...

మున్సిపల్ అధికారులకు సూచించిన కార్పోరేటర్....

కుత్బుల్లాపూర్ సి కే న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్ధాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున ఆలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు. చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాల) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారపు అంజయ్య, భాన్స్వాడ వెంకటేష్, నాగభూషణం, ఇస్తారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెటర్ రింకూ సింగ్ పై వేటు వేసిన ఎన్నికల సంఘం

టీమ్ ఇండియా డాషింగ్ బ్యాట్స్ మన్ రింకూ సింగ్ పై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది..! అదేంటి...? ఒక జాతీయ క్రికెటర్ పై చర్యలు తీసుకోవాల్సింది భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కదా..? మరి ఎన్నికల సంఘానికి ఏం సంబంధం అంటారా? దీని వెనుక ఓ పెద్ద కథే ఉంది..

**ఐదుసిక్సుల వీరుడు...**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో వరుసగా ఐదు సిక్సులు కొట్టి మ్యాచ్ గెలిపించి.. అటునుంచి అటే భారత జట్టులోకి వచ్చాడు రింకూ సింగ్. టి20ల్లో లోయరార్డర్ లో ఫినిషర్ పాత్ర పోషిస్తున్నాడు. అటు ఐపీఎల్ లోనూ కోల్ కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు మంచి విజయాలు అందిస్తూ కీలక ఆటగాడిగా ఎదిగాడు. నిరుడు జరిగిన మెగా వేలంలో కేకేఆర్ అతడిని రూ.13 కోట్లకు అట్టిపెట్టుకుంది. కేవలం రూ.లక్షల నుంచి మొదలైన అతడి ప్రస్థాన ఇప్పుడు రూ.13 కోట్లకు చేరడం గమనార్హం.

**రూ.3 కోట్ల విల్లాకు ఓనరు...**

ఒకనాడు గ్యాస్ డెలివరీ ఏజెంట్ అయిన తండ్రికి చేదోడు వాదోడుగా ఉన్న రింకూ జీవితంలో స్థిరపడేందుకు చాలా పనులు చేశాడు. అయినప్పటికీ క్రికెట్ ను మాత్రం వదల్లేదు. అదే అతడి జీవితాన్ని మార్చింది. ఇప్పుడు రింకూ రూ.3 కోట్లకు పైగా విలువచేసే విల్లాలో జీవిస్తున్నాడు. అందులో తాను ఐదు సిక్సులు కొట్టిన బ్యాట్ కు ప్రత్యేక ప్రదేశం కల్పించాడు.

**ఎంపీ గారికి కాబోయే భర్త..**

యూపీకి చెందిన రింకూ సింగ్ త్వరలో ఎంపీ ప్రియా సరోజ్ ను వివాహం చేసుకోనున్నాడు. ఇప్పటికే వీరి నిశ్చితార్థం జరిగింది. ప్రియా సరోజ్ తొలిసారి ఎంపీ. అక్కడి ప్రతిపక్షం సమాజ్ వాదీ పార్టీ కి చెందినవారు. కాగా, పేద ఇంటి నుంచి వచ్చిన రింకూను గతంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు చైతన్యం కార్యక్రమం స్వీప్ నకు బ్రాండ్ అంబాసిడర్ గా నియమించింది. అయితే, ఎంపీ ప్రియా సరోజ్ తో వివాహం నేపథ్యంలో అతడిని ఈ బ్రాండ్ అంబాసిడర్ పదవి నుంచి తప్పించింది. నిష్పాక్షికత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# వీడియో గేమ్స్ తో తీవ్రవాదుల రిక్రూట్మెంట్... ఎలా చేస్తున్నారంటే..!




ఇటీవల కాలంలో బయటకు వెళ్లి ఆడుకునే వారి సంఖ్య చాలా తగ్గిపోయిన సంగతి తెలిసిందే. స్కూల్, కాలేజీ నుంచి వచ్చిన తర్వాత ఆన్ లైన్ గేమ్స్, వీడియో గేమ్స్ ఆడేందుకే నేటి తరం ఎక్కువగా ఆసక్తి చూపుతోంది. గంటల తరబడి స్క్రీన్ ముందు అతుక్కుపోతుంది. దీంతో... ఇప్పుడు ఉగ్రవాదుల కన్ను వీటిపై పడిందని.. ఇక్కడి నుంచి యువతను ఆకర్షిస్తున్నారని అంటున్నారు. అవును... పిల్లోడు ఇంట్లోనే ఉన్నాడు.. బయటకు వెళ్లలేదులే అని అతడిని పట్టించుకోకపోతే ఇక అంతే సంగతులు అని అంటున్నారు బ్రిటిష్ పరిశోధకులు. ఎందుకంటే.. వీడియో గేమ్స్ ఆడేటప్పుడు ఇతరులతో చాట్ చేయడానికి ఉండే అవకాశాన్ని టెర్రరిస్టు బృందాలు ఉపయోగించుకుంటున్నాయని.. దీనిపై నిఘా అతితక్కువగా ఉండటంతో దీన్నే అవకాశంగా మార్చుకుంటున్నారని తెలిపారు. ఇక్కడి నుంచే అమాయక పిల్లలను, టీనేజర్లను తమ వైపు లాక్కునేందుకు గేమింగ్ వరల్డ్ ను ఉగ్రవాదులు పావుగా వాడుకుంటున్నారని బ్రిటీష్ పరిశోధకులు చెబుతున్నారు. ఫ్రాంటియర్స్ ఇన్ సైకాలజీ జర్నల్ లో ప్రచురితమైన నివేదిక ప్రకారం.. వివిధ రకాల తీవ్రవాద గ్రూపులు, వ్యక్తులు.. వీడియో గేమ్ లు ఆడుతూ చాట్ చేయడానికి అనుమతించే ప్లాట్ ఫారమ్ లను అడ్డాగా మార్చుకుంటున్నాయి. ఆంగ్లియా రస్కిన్ విశ్వవిద్యాలయంలోని అంతర్జాతీయ పోలీసింగ్, ప్రజా రక్షణ పరిశోధన సంస్థలో సీనియర్ రీసెర్చ్ ఫెలో అయిన డాక్టర్ విలియం ఆల్ చార్న్, తన సహోద్యోగి డాక్టర్ ఎలిసా ఒరోఫినోతో కలిసి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా... గేమింగ్ ప్లాట్ ఫారమ్ లను ఉగ్రవాదులు తమ కార్యకలాపాలకు 'డిజిటల్ ప్లే గ్రౌండ్స్' గా ఉపయోగించుకుంటున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో... నయా నాజీల వంటి టెర్రరిస్టు బృందాలు విద్యార్థుల్లో స్త్రీ ద్వేషాన్నీ, యూదు ద్వేషాన్నీ, జాత్యహంకారాన్నీ, కుట్ర సిద్ధాంతాలనూ వ్యాపింపజేస్తున్నాయని.. వాటిపట్ల ఆకర్షితులయ్యే యువతను తమవైపు తిప్పుకుంటున్నాయని వివరించారు. ఎడిన్ బర్గ్ స్కూల్లో కాల్పులు జరుపుతానని బెదిరించిన 18 ఏళ్ల ఫెలిక్స్ వింటర్ ఉదంతాన్ని ఈ సందర్భంగా ఉదహరించారు. అతడు నాజీ అనుకూల డిస్కార్డ్ గ్రూపుతో 1,000 గంటలకు పైగా చాట్ చేసినట్లు నిర్ధారణ కావడంతో.. కోర్టు ఆ యువకుడికి 6 ఏళ్ల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. అందువల్ల పిల్లలు ఆడే ఆన్ లైన్ గేమ్స్ పైనా తల్లితండ్రులు ఓ కన్నేసి ఉంచాలని చెబుతున్నారు.

# శంషాబాద్ డబ్బు.. సిట్ కు కీలక ప్రశ్నలు

హైదరాబాద్ నగర శివార్లలోని సులోచన ఫాం హౌసులో స్వాధీనం చేసుకున్న రూ.11 కోట్ల నగదు ఎవరిదో తేల్చడం పోలీసులకు సవాల్ గా మారిందని అంటున్నారు. ఏపీ మద్యం స్కాంపై విచారణ చేస్తున్న సిట్ అధికారులు దర్యాప్తులో నగదు డంపు బయటపడగా, ఆ సొమ్ము అంతా మద్యం స్కాంలో ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డిదేనని ప్రచారం జరిగింది. అయితే ఆ డబ్బుతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూ కోర్టులో పిటిషన్ వేసిన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆ డబ్బు ఎప్పుడు బ్యాంకు నుంచి విత్ డ్రా చేశారు? ఎవరు చేశారో తేల్చాలంటూ కోర్టును అభ్యర్థించడంతో సిట్ ఇరకాటంలో పడిందని అంటున్నారు. మద్యం స్కాంపై విచారణ చేస్తున్న సిట్ అధికారులు ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డికి చెందినదిగా చెబుతున్న రూ.11 కోట్లు అక్కడికి ఎలా వచ్చిందన్న విషయం తేల్చడమే పెద్ద సమస్యగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏ40 వరుణ్ పురుషోత్తం వాంగ్మూలం ప్రకారం ఆ డబ్బు నిందితుడిదేగా ఏసీబీ చెబుతున్నా, నిందితుడు లేవనెత్తిన ప్రశ్నలతో కేసు విచారణ కీలక మలుపు తిరగినట్లుగా చెబుతున్నారు.సిట్ ఆరోపణలను ఖండిస్తూ నిందితుడు కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో కీలక విషయాలను ప్రస్తావించినట్లు చెబుతున్నారు. అందులో ప్రధానమైనది 2024 జూన్ లో రూ.11 కోట్లను తాను దాచాను అనడంలో వాస్తవం లేదని చెప్పడంతోపాటు ఆ నోట్ల కట్టల బ్యాచ్ నంబర్లను వీడియోగ్రఫీ తీయడంతో ఎప్పుడు మార్కెటులోకి విడుదల చేశారో రిజర్వ్ బ్యాంకు ఇండియాతో నిగ్గు తేల్చాలని ఏసీబీ కోర్టులో రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. ఆ నోట్ల కట్టలపై నంబర్ల ఆధారంగా డబ్బును ఎప్పుడు, ఎవరు, ఎక్కడ డ్రా చేశారో తేల్చొచ్చని రాజ్ కేసిరెడ్డి పట్టుబట్టారు. రాజ్ కేసిరెడ్డి తరపు న్యాయవాదుల వాదనతో కోర్టు ఏకీభవించింది. ఆ పని చేయాలని సిట్ ను ఆదేశించింది.

# పాకిస్థాన్‌పై ట్రంప్ ప్రేమ.. కారణం ఇదేనా?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పాకిస్థాన్‌ను పొగడటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఆయన భారత్‌కు అనుకూలంగానూ, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగానూ మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు పాకిస్థాన్‌పై ఆయన ప్రదర్శిస్తున్న సానుకూల వైఖరి వెనుక ఒక కీలకమైన ఆర్థిక ఒప్పందం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**WLF-పాకిస్థాన్ ఒప్పందం**

2025 మే నెలలో పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్ – అమెరికాకు చెందిన వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ మధ్య ఒక ముఖ్యమైన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యం పాకిస్థాన్‌లో బ్లాక్‌చైన్ టెక్నాలజీని , డిజిటల్ ఫైనాన్స్ వ్యవస్థను అభివృద్ధి చేయడం. ఈ ఒప్పందం ద్వారా పాకిస్థాన్ క్రిప్టో రంగంలో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అవుతుందని భావిస్తున్నారు.

**ట్రంప్ కుటుంబానికి లాభదాయకమైన ఒప్పందం**

ఈ ఒప్పందానికి ట్రంప్‌కు ఉన్న సంబంధం ఇక్కడే ఉంది. WLF కంపెనీలో ట్రంప్ కుమారులు ఎరిక్ ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్ , ఆయన అల్లుడు జారెడ్ కుష్నర్‌లకు కలిపి దాదాపు 60 శాతం వాటా ఉంది. ఈ ఒప్పందం అమలులోకి వచ్చి WLF లాభపడితే, ట్రంప్ కుటుంబం నేరుగా ఆర్థికంగా లాభపడుతుంది.

**వ్యాపార ప్రయోజనాల కోసమే పాకిస్థాన్‌పై ప్రేమ?**

గతంలో విమర్శించిన దేశంపై ట్రంప్ ఇప్పుడు సానుకూల వైఖరిని ప్రదర్శించడం వెనుక వ్యాపార ప్రయోజనాలే ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ వ్యూహం కంటే, ఈ ఆర్థిక లాభాలే ట్రంప్ వైఖరిని మార్చి ఉండవచ్చని వారు విశ్లేషిస్తున్నారు.

**భారత్‌కు ఒక పరోక్ష హెచ్చరిక?**

భారతదేశం రష్యాతో చమురు ఒప్పందాలు చేసుకున్న సమయంలో అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న వేళ, ట్రంప్ పాకిస్థాన్‌ను ప్రశంసించడాన్ని ఒక హెచ్చరికగా చూడవచ్చని కొందరు భావిస్తున్నారు. ట్రంప్ మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న ఈ సమయంలో ఈ డిజిటల్ ఒప్పందం ఆయనకు మరో వాణిజ్యపరమైన ఆధారాన్ని అందించవచ్చు. వ్యక్తిగత ఆర్థిక లాభాలు రాజకీయ వైఖరిని ప్రభావితం చేస్తున్నాయా అనేది ఇప్పుడు సమాధానం కోసం ఎదురు చూస్తున్న ప్రశ్న.

# మాజీ సీఎం జగన్ అరెస్టు.. కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు



ఏపీ లిక్కర్ స్కాంపై విచారణ కీలక మలుపులు తిరుగుతోంది. దాదాపు 40 మంది నిందితులను గుర్తించిన ప్రత్యేక దర్యాప్తు అధికారులు ఇప్పటికే 12 మంది నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇందులో వైసీపీ కీలక నేతలు కూడా ఉన్నారు. అయితే లిక్కర్ స్కాంలో అంతిమ లబ్ధిదారుగా భావిస్తున్న మాజీ సీఎం జగన్ అరెస్టుపై అధికార కూటమికి చెందిన కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. లిక్కర్ స్కాంపై దర్యాప్తు చేస్తున్న సిట్ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీటులో మాజీ సీఎం జగన్ పేరును ప్రస్తావించింది. దీంతో ఆయన అరెస్టుపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇదే విషయాన్ని మీడియా కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన జగన్ అరెస్టుపై ప్రభుత్వ ఆలోచనను స్పష్టం చేశారు. రూ.3,500 కోట్ల మేర ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని లిక్కర్ స్కాంపై ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ స్కాంపై మాట్లాడిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఏపీ లిక్కర్ స్కాం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేనని చెప్పారు. ఏ ఆధారాలు లేకుండానే పార్లమెంటు సభ్యుడిని అరెస్టు చేయరు కదా? అని ఎదురు ప్రశ్నించిన కేంద్రమంత్రి చంద్రశేఖర్ ఆధారాలు లభించగానే బిగ్ బాస్ ను సైతం అరెస్టు చేస్తారని స్పష్టం చేశారు. దీంతో లిక్కర్ కేసులో బిగ్ బాస్ గా ప్రచారం జరుగుతున్న మాజీ సీఎం జగన్ అరెస్టుకు ఇంకా ఆధారాలు లభించలేదా? అన్న చర్చ మొదలైంది.

ఏపీ లిక్కర్ స్కాంలో ప్రతిపక్ష వైసీపీ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా మాజీ సీఎం జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా భావిస్తున్న ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అరెస్టుతో జగన్ కు కష్టాలు చుట్టుముట్టినట్లేనని ప్రచారం జరిగింది. అయితే తొలి చార్జిషీటులో లిక్కర్ స్కాంలో వసూలు చేసిన కమీషన్ డబ్బు మాజీ సీఎం జగన్ కు అందినట్లు సిట్ ప్రస్తావించింది. అయితే దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయా? లేవా? అన్నది మాత్రం స్పష్టం కాలేదు. ఇదే సమయంలో జగన్ పాత్రకు సంబంధించి ఆధారాలు ఉంటే ఆయనను నిందితుడిగా చేర్చేవారని అంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రి పెమ్మసాని వ్యాఖ్యలను పరిశీలిస్తే జగన్ పాత్రపై సిట్ ఇంతవరకు ఎలాంటి ఆధారాలు సేకరించలేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చెప్పిన ప్రకారం జగన్ అరెస్టు ఇప్పట్లో ఉండదనే విషయం అర్థమవుతోందని అంటున్నారు.

# బిగ్ బ్రేకింగ్... అత్యాచారం కేసులో మాజీ ప్రధాని మనవడుకి జీవిత ఖైదు!



ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను కోర్టు దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శిక్షను ఈ రోజు వెల్లడిస్తానని తెలిపింది. ఈ క్రమంలో తాజాగా ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. ఈ మేరకు బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే తీర్పు వెల్లడించారు!

అవును... ఇంట్లో పనిమనిషిపై పదే పదే అత్యాచారానికి పాల్పడినట్లు నమోదైన కేసులో మాజీ ప్రధాని దేవె గౌడ మనవడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలిన నేపథ్యంలో తాజాగా శిక్ష ఖరారైంది. ఇందులో భాగంగా... అతనికి జీవిత ఖైదు పడింది. రూ.10 లక్షల జరిమానాను కోర్టు విధించింది. ఇదే సమయంలో.. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది.

కాగా... హొళెనరసీపురలోని రేవన్న కుటుంబానికి చెందిన ఫామ్ హౌస్ లో ఇంటి పనిమనిషిగా పనిచేస్తున్న మహిళ (47).. 2021 నుండి ప్రజ్వల్ రేవణ్ణ తనపై పదే పదే అత్యాచారం చేశాడని 2024 ఏప్రిల్ 28న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో వీడియో రికార్డ్ చేసి, ఈ వ్యవహారం గురించి ఎవరికైనా చెబితే వాటిని బయట పెడతానని బెదిరించాడని ఆరోపించారు!

అతడి ఫోన్ లో 2,000కు పైగా వీడియోలు ఉన్నాయని దర్యాప్తు అధికారులు గుర్తించారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్ పై నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రజ్వల్ విదేశాలకు వెళ్లిపోయారు. అయితే.. కుటుంబసభ్యుల హెచ్చరికతో చివరకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. అప్పటి నుంచి విచారణ కొనసాగుతోంది.

ఈ క్రమంలో 14 నెలలుగా ప్రజ్వల్ జైల్లో విచారణ ఖైదీగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో... అతడిని దోషిగా తేలుస్తూ ఆగస్టు 1న కోర్టు తీర్పు ప్రకటించింది. ఆ సమయలో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని ప్రజ్వల్ వేడుకున్నాడు.. బిగ్గరగా ఏడ్చాడు.. కన్నీరుమున్నీరుగా విలపించాడు.. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు.బాధితురాలి తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిఎన్ జగదీష్ స్పందిస్తూ... ఆమెపై పదే పదే అత్యాచారం చేసి, బ్లాక్ మెయిల్ చేశారని, లైంగిక వేధింపుల వీడియో చూసిన తర్వాత ఆమె ఆత్మహత్య చేసుకుని చనిపోవాలని కూడా భావించారని తెలిపారు. లైంగిక వేధింపుల వీడియోలు ప్రజ్వల్ క్రూరమైన మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని మీడియాతో వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో... అతను సిట్టింగ్ ఎంపీ అని.. అతనికి చట్టం గురించి పూర్తిగా తెలుసని.. అయినప్పటికీ అలాంటి చర్యలకు పాల్పడ్డాడని.. అతను చాలా మంది మహిళల వీడియోలను రికార్డ్ చేసే అలవాటు ఉన్న నేరస్థుడని తెలిపారు!

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

### పార్టీలోకి ఎంట్రీయే అవకాశం లేదట..

# కేటీఆర్ కీలక నిర్ణయం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వారికి ఇక పార్టీలోకి అనుమతించే ప్రసక్తి లేదని చెబుతున్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలను ఇక మళ్లీ తిరిగి వచ్చినా తీసుకోకూడదని నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ నుంచి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్ పై తీర్పు వెలువడి మూడు నెలల్లో తేల్చలాని స్పీకర్ ను ఆదేశించడంతో ఉప ఎన్నికలు వస్తాయని నమ్ముతున్నారు. ఉప ఎన్నికలు వచ్చినా, 2028లో జరిగే ఎన్నికల్లోనైనా ఈ పది మంది ఎమ్మెల్యేలను తిరిగి పార్టీలోకి తీసుకునే అవకాశం లేదని చెబుతున్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచిన ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. మొత్తం పది మంది చేరడంతో వారిపై బీఆర్ఎస్ నేతలు హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ మూడు నెల్లలో నిర్ణయం తీసుకోవాల్సి ్ఉంది.

**పార్టీ మారిన ఎమ్మెల్యేలు...**

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహీపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీలు పార్టీ మారిన వారిలో ఉన్నారు. అయితే వీరిలో ఏ ఒక్కరికీ టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదే పదే చెబుతున్నారు.

**కొందరు సంకేతాలు పంపడంతో...**

అయితే పది మంది ఎమ్మెల్యేలల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ లోకి రావడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈమేరకు మధ్యవర్తుల ద్వారా సంకేతాలు పంపించారట. బీఆర్ఎస్ లోనే తమకు గెలుపు కానీ, రాజకీయ భవిష్యత్ ఉంటుందని భావించిన పార్టీ నేతలు తిరిగి కారు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కేసీఆర్ అంగీకరించినా కేటీఆర్ మాత్రం వారి తిరిగి చేరికకు అంగీకరించడం లేదు. మరొకవైపు మొహమాటంగా లేకుండా కేటీఆర్ మొహం మీదనే చెప్పేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీని వదిలి పెట్టి వెళ్లిపోయిన వారిని తిరిగి తీసుకునేది లేదని, ఆ నియోజకవర్గాల్లో కొత్త వారికి అవకాశం కల్పించాలని నిర్ణయించారు.

# ఇంట్లో మొక్కలు పెంచితే..
# బోలెడన్ని ప్రయోజనాలు

### గాలిని శుభ్రం చేసే శక్తి మొక్కలకు ఉంది
### వీటి నుంచి అదే పనిగా స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల
### ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం
### ఇంటి మొక్కలతో నాణ్యమైన నిద్ర, ఆరోగ్యం



కొందరు ఇంట్లో కొంచెం ఖాళీ స్థలం ఉన్నా దాన్ని మొక్కలతో నింపేస్తారు. పూల కుండీల్లో తమకు నచ్చిన మొక్కలను పెంచుకుంటూ, ప్రాణంగా చూసుకుంటారు. మొక్కలపై, పర్యావరణంపై ప్రేమతోనే అనుకోకండి. మొక్కలను పెంచడం వల్ల అదనంగా మనకూ ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ మధ్య సోషల్ మీడియాలో ఒక అంశం తెగ ట్రెండింగ్ అయింది. కూలర్ లో నీళ్లు పోస్తున్న ఫొటోను పెట్టి.. 'మొక్కలకు నీళ్లు పోస్తే ఈ అవస్థ తప్పేదిగా' అంటూ క్యాప్షన్ పెట్టారు. ఇది చాలా మందిని ఆలోచింపచేసింది. ఇందులో నిజంగా ఎంతో అర్థం ఉండడంతో తెగ షేర్ కూడా అయింది. అవును నిజమే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి, అవి చెట్లుగా మారితే బతికి ఉన్నంత కాలం అవి మనకు నీడను ఇవ్వడమే కాదు. ఎంతో కాలుష్యాన్ని తగ్గిస్తాయి. వేడి నుంచి ఉపశమనాన్ని, పర్యావరణ కాలుష్యం నుంచి రక్షణనిచ్చే చెట్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరం.

**వాయు నాణ్యత**

ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్ అవసరం నేడు ఎంతో ఉంది. దీనికి కారణం వాయు, పారిశ్రామిక కాలుష్యం అధికం కావడమే. ఇంట్లో ఒక ప్యూరిఫయర్ ఉంటే ఎంత మేలు చేస్తుందో తెలియదు కానీ, ఒక్క చెట్టు ఉంటే అంతకంటే ఎక్కువ మేలు చేస్తుందని చెప్పొచ్చు. మొక్కలు సహజంగానే గాలిని ఫిల్టర్ చేసే సాధనాలు. గాల్లోంచి హాని కారకాలను తొలగిస్తాయి. ఇంట్లోని కుండీల్లో పెంచుకునే స్పైడర్ ప్లాంట్స్, పీస్ లిల్లీస్ తదితర మొక్కలు హానికారక టాక్సిన్లను తొలగిస్తాయి. ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయి.

**ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం**

ఇంట్లో మొక్కలతో మరో ప్రయోజనం మనలో ఒత్తిడి తగ్గుతుంది.

ఆందోళన కూడా ఉపశమిస్తుంది. ఎందుకంటే మొక్కల నుంచి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతుంది. అది మనసుకు ఉల్లాసాన్నిస్తుంది. మొక్కలు చుట్టూ ఉంటే మరింత సమర్థవంతంగా పనిచేస్తారని, జ్ఞాపకశక్తికి చురుగ్గా మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడుపై మొక్కలు చూపించే సానుకుల ఫలితాలే దీనికి కారణం.

**వ్యాధి నిరోధక శక్తి**

ఇంట్లో పెంచుకునే మొక్కలతో వ్యాధి నిరోధక శక్తి బలపడుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. మొక్కలు ఫైటోసైడ్స్ ను విడుదల చేస్తాయి. బ్యాక్టీరియా, వైరస్ పై పోరాడడంలో సాయపడే సహజ రసాయనం ఫైటోసైడ్స్.

**నాణ్యమైన నిద్ర**

మొక్కలు మన నిద్ర నాణ్యతను కూడా పెంచుతాయి. ఎందుకంటే మొక్కల

నుంచి మనకు చక్కని ఆక్సిజన్ అందడం వల్ల నిద్ర నాణ్యత మెరుగు పడుతుంది. ఒత్తిళ్లు కూడా తగ్గుతాయి. కనుక మంచి నిద్ర సాధ్యపడుతుంది.

# రోజువారీ ఇవి అందేలా చూసుకుంటే..
# జుట్టు రాలడాన్ని నివారించవచ్చు!

### శిరోజాలకు పోషకాల అవసరం ఎంతో
### బయోటిన్, విటమిన్ ఈ, సీ, ఏ అందేలా చూసుకోవాలి
### ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తోనూ ప్రయోజనం



శిరోజాలు రాలిపోవడం వెనుక ఎన్నో కారణాలు ఉంటాయి. పోషకాలు లోపించొచ్చు. లేదంటే ఒత్తిడి, ఆందోళన కారణం కావచ్చు. హార్మోన్లలో మార్పులతోనూ శిరోజాలు రాలిపోయే సమస్య ఎదురవుతుంది. అయితే కారణాన్ని గుర్తిస్తే ఈ సమస్యను సులభంగానే నయం చేసుకోవచ్చు. నివారించలేని సమస్య ఇది కానే కాదు. ముఖ్యంగా శిరోజాలకు బలాన్నిచ్చే ముఖ్యమైన పోషకాలు కొన్ని ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారం రూపంలో అందేలా చూసుకోవాలి.

**బయోటిన్**

ఇది బీ 7 విటమిన్. ఇది లోపించడం వల్ల శిరోజాలకు బలం తగ్గుతుంది. బయోటిన్ లోపించినప్పుడు జుట్టు కుదుళ్లకు సరిపడా ఆక్సిజన్ సరఫరా కాదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. దాంతో జుట్టు రాలుతుంది. 18 ఏళ్లు నిండిన వారు ప్రతి రోజూ 30 ఎంసీజీ నుంచి 100 ఎంసీజీ వరకు బయోటిన్ అందేలా చూసుకోవాలి. బయోటిన్ కొంచెం ఎక్కువైనా మూత్రం ద్వారా విసర్జితం అవుతుంది.

**విటమిన్ ఏ**

సాధారణంగా విటమిన్ ఏ అంటే కంటి ఆరోగ్యానికే అనుకుంటుంటాం. కానీ, ఇది శిరోజాల ఎదుగుదలకూ ముఖ్యమే. విటమిన్ ఏ ఎక్కువైనా ప్రమాదమే. అందుకని రోజులో 900 ఎంసీజీ పరిమాణం మించకుండా విటమిమన్ ఏ తీసుకోవచ్చు. ఎక్కువ తీసుకుంటే అదనపు మొత్తాన్ని మన శరీరం మూత్రం ద్వారా బయటకు పంపలేదు. శరీరంలోనే నిల్వ చేసుకుంటుంది. కనుక మోతాదు మించకూడదు.

**ఐరన్**

మన శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ ను ఎర్ర రక్త కణాలు చేరవేస్తాయి. అప్పుడు జీవక్రియలు సాఫీగా నడుస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలి. ఐరన్ లోపిస్తే జుట్టు కూడా రాలిపోతుంది. రోజులో పెద్దవారు గరిష్టంగా 45 ఎంజీ మించకుండా ఐరన్ అందేలా చూసుకోవాలి.

**ఒమెగా 3**

ఇవి మంచి కొవ్వులు. జుట్టు ఎదిగేందుకు సైతం ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపయోగపడుతాయి. జుట్టు రాలిపోతున్న వారికి ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్, 6 యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లను ఇచ్చి చూసినప్పుడు మంచి ఫలితాలు కనిపించాయి.

**విటమిన్ డీ**

విటమిన్ డీ లోపం అలోపీసియాకు దారితీస్తుంది. అంటే మహిళల్లో బట్టతలను ఇలా చెబుతారు. వెంట్రుకలకు సంబంధించి కొత్త ఫాలికల్స్ ఏర్పడడంలో విటమిన్ డీ ప్రభావం ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. పెద్దలు రోజువారీ 600 ఐయూల మేరకు విటమిన్ డీ అందేలా చూసుకోవాలి.

**విటమిన్ ఈ**

విటమిన్ ఈ కూడా జుట్టు ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరం. ఇది లోపించినా జుట్టు రాలిపోవచ్చని పలు అధ్యయనాలు వెల్లడించాయి. రోజువారీగా 3-4 ఎంజీ మేర తీసుకోవచ్చు.

**విటమిన్ సీ**

వ్యాధి నిరోధక శక్తిని విటమిన్ సీ పెంచుతుంది. చర్మం, శిరోజాల ఆరోగ్యానికి కారణమయ్యే కొల్లాజెన్ ను పెంచుతుంది. రోజులో 50-75 ఎంజీ మధ్య విటమిన్ సీని ఆహారం ద్వారా అందేలా చూసుకోవాలి. పోషకాల లోపం లేకుండా జాగ్రత్త పడిన తర్వాత కూడా జుట్టు రాలే సమస్య తగ్గకపోతే.. అప్పుడు వైద్యుల సలహా అవసరపడుతుంది.



యాషికా ఆనంద్ డ్రామా హింట్‌తో అద్భుతమైన లుక్‌ను పంచుకున్నారు

# బెడ్‌పై జాన్వీ మతి చెడే భంగిమలు




నేటి జెన్ జెడ్ కిడ్స్ లో జాన్వీ కపూర్ స్టైల్ వేరు. ఈ భామ తన కోస్టార్స్ కంటే అన్నిటిలో అడ్వాన్స్ డ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు స్టన్నింగ్ ఫ్యాషన్ సెన్స్, మేకోవర్ తో కట్టి పడేస్తుంది. స్టైల్ ఐకాన్ అన్న పదానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పుడు ఈ జెన్ జెడ్ బ్యూటీ మరోసారి తనదైన స్టైల్ ఎలివేషన్ తో మతులు చెడగొడుతోంది.జాన్వీ టాప్ లెస్ దుస్తుల్లో కనిపించి టాప్ లేపేసింది. ఈ కపూర్ బ్యూటీ తనలోని ఇన్నర్ సొగసును ఆవిష్కరించే లోదుస్తులను ధరించింది. అయితే ఈ లోదుస్తులను కవరప్ చేస్తూ, బ్లాక్ కలర్ కోట్ ని కూడా జాన్వీ కపూర్ ధరించింది. ఒక ఫోటోలో జాన్వీ ఊలు జాకెట్ ని కూడా ధరించి కనిపించింది. ముఖ్యంగా బెడ్ పై రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చిన జాన్వీ.. రకరకాల డిజైనర్ లుక్స్ లో కనిపించి హృదయాలను కొల్లగొట్టింది.ఈ ఫోజులు చూడగానే యూత్ జాన్వీ భంగిమలకు మైండ్ బ్లాంక్ అయ్యిందని కామెంట్ చేస్తున్నారు. ఓ నెటిజన్ బెడ్ పై జాన్వీ భంగిమలు చూడగానే మతి చెడింది! అంటూ ట్వీట్ చేసాడు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ యువతరం వాట్సాపులు, సోషల్ మీడియాల్లో వైరల్ గా మారుతోంది.

కెరీర్ మ్యాటర్ కి వస్తే.. జాన్వీ కపూర్ ఇటీవలే ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో నటించింది. వెంటనే మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ సరసన - పెద్ది-లో అవకాశం అందుకుంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతున్న సంగతి తెలిసిందే. ఓవైపు చరణ్ తో షూటింగ్ లో పాల్గొంటూనే, మరోవైపు వరుసగా మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్లను జాన్వీ షేర్ చేస్తోంది.



క్రిస్టల్ డిసౌజా యొక్క గ్లామరస్ లుక్ అభిమానులను మంత్రముగ్దులను చేస్తుంది

# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్



ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది.

ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం మరియు రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది.దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మీ దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది.ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. గతంలో అజయ్ దేవగణ్- తమన్నా కాంబినేషన్ లో హిమ్మత్ వాలా రాగా ఆ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వారిద్దరి కలయికలో సినిమా వస్తోంది. ఇవి కాకుండా అరుణబ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రాకు జోడీగా వివాన్ అనే సినిమాలో కూడా తమన్నా నటిస్తోంది. ఇవి చేస్తూనే టాలీవుడ్, కోలీవుడ్ లో మరిన్ని సినిమాలను లైన్ లో పెట్టడానికి తమన్నా కథలు వింటూ చాలా బిజీగా ఉంటోంది.